

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 29, జూన్ 2025 పేజీలు - 8


# అక్రమ వడ్డీ వ్యాపారస్తుల పట్ల జిల్లా ప్రజలు జాగ్రత్త

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



*నల్గొండ జిల్లా బ్యూరో*

జిల్లాలో రైతులను, అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని కొందరు మోసగాళ్లు షేర్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు అంటూ అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అధిక వడ్డీ ఆశకు పోతే అసలుకే ఎసరు అవుతుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎవరైనా అమాయక ప్రజలను, రైతులను అధిక వడ్డీ ఇస్తామని మభ్యపెట్టీ వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిం చారు. జిల్లాలో కొంత మంది ప్రజలు ఇండ్ల భూములు, వ్యవసాయ భూములు, మరియు బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకొచ్చి మరి అక్రమ వ్యాపారాలకు అధిక వడ్డీ ఆశకు డబ్బులు ఇస్తున్నారని వారు మొదటగా కొంత మొత్తంలో ఇస్తూ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వగానే మోసాలకు గురి చేస్తారని అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సొంత చుట్టాలు, చుట్టూ పక్కన వాళ్ళను ఎంచుకొని మన మద్యలో ఉంటూ ఎక్కడికి వెళ్ళడు మనవాడిలా నమ్మిస్తూ వ్యాపారాలు చేస్తున్నారు. అలాగే ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ అధిక వడ్డీలను వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో సైబర్ నేరాల పట్ల అనేక అవగాహన సదస్సులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేసిన, అధిక వడ్డీలు ఇస్తామని మభ్యపెట్టీ డబ్బులు వసూలు చేసిన అలాంటి వారి సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలనీ కోరారు.




గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు ధీటుగా

## నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో

# డాక్టర్లు శస్త్ర చికిత్సలు నిర్వహించాలి

- పలువురు డాక్టర్లకు సన్మానం
- నూతనంగా నిర్మిస్తున్న మ్యూజియం, ఇండోర్ గేమ్స్ ఆల్, డైనింగ్ హాల్‌ను పరిశీలన

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

*నల్గొండ ఉమ్మడి జిల్లా బ్యూరో*

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి 60 సంవత్సరాల మహిళ కడుపులో నుండి కణతిని తొలగించిన డాక్టర్ల బృందాన్ని శనివారం ఘనంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సన్మానించారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల సహకారంతో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహించడం సంతోష కరమన్నారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ద్వారా భవిష్యత్తులో మరిన్ని అద్భుతమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. వృత్తిపరంగా ఎన్నో ఒత్తిడిలు ఉన్నప్పటికీ వైద్య వృత్తిలో ఉంటూ పేద ప్రజలకు వైద్య సేవలందించడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే కాకుండా, గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు ధీటుగా నల్గొండ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల సహకారంతో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి డాక్టర్లు అరుదైన శస్త్ర చికిత్సలు చేయడం పట్ల ఆమె ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి డాక్టర్లను అభినందించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడం డాక్టర్ల బాధ్యత అయినప్పటికీ వారు చేస్తున్న సేవలు అమోఘమని, అందుకుగాను వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల ప్రభుత్వ ప్రధానాస్పత్రిలో ఒక డాక్టర్ల బృందం మోకాలు మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా, నిర్వహించగా మరో డాక్టర్ల బృందం 60 సంవత్సరాల వయసు కలిగిన మహిళకు శస్త్ర చికిత్స నిర్వహించి సుమారు 6 కిలోల కణతిని తొలగించడం డాక్టర్ల వృత్తికి మిగతా 3లో

# గంజాయి ముఠా పట్టివేత

## – చింతలపాలెంలో నలుగురు అరెస్టు, ఒకరు పరారీ

## – 2.7 కేజీలు గంజాయి స్వాధీనం

చింతలపాలెం, మేజర్‌న్యూస్ ః గంజాయికి బానిసై ఐదుగురు యువకులు చివరికి శనివారం పోలీసుల చేతికి చిక్కారు. సులువుగా డబ్బు సంపాదించాలనే ఆశతో గంజాయి వ్యాపారంలోకి అడుగుపెట్టిన ఈ ముఠా పట్టుబడింది. మండలంలోని దొండపాడు, గాంధీనగర్ తండా గ్రామాలకు చెందిన ముడావత్ అశోక్, కొత్తపల్లి నాగార్జున,నంటూరి రత్నాకర్‌రెడ్డి, వేముల నాగరాజు, కేతవరపు సాయి అనే ఐదుగురు స్నేహితులు మూడు సంవత్సరాలుగా గంజాయికి అలవాటుపడి ఇప్పుడు వ్యాపార్తంగా మారుస్తామన్న ఉద్ధేశంతో పెద్ద ప్లాన్ వేశారు. ఇందులో భాగంగా బైక్ మీద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా సిలేరుకు వెళ్లి గుర్తు తెలియని వ్యక్తులచే ఐదు కేజీల గంజాయిని కొనుగోలు చేశారు. అనంతరం దొండపాడు గ్రామంలోని ఖాళీ స్థలంలో దాన్ని దాచిపెట్టారు. ఆ గంజాయిని పంచుకునే క్రమంలో పోలీసులు దాడి చేసి నలుగురిని అరెస్టు చేశారు. మిగిలిన నిందితుడు కేతవరపు సాయి తన బైక్‌పై రెండు కేజీల గంజాయితో పరారు అయ్యాడు. ముడావత్ అశోక్ వద్ద 1.240 కేజీల గంజాయి, ఒక సెల్‌ఫోన్, కొత్తపల్లి నాగార్జున వద్ద 530 గ్రాముల గంజాయి, ఒక సెల్‌ఫోన్, స్కూటీ, నంటూరి రత్నాకర్‌రెడ్డి వద్ద 500 గ్రాముల గంజాయి, ఒక సెల్‌ఫోన్, వేముల నాగరాజు వద్ద 514 గ్రాముల గంజాయి, ఒక సెల్‌ఫోన్, మొత్తం 2.784 కేజీల గంజాయి,నాలుగు సెల్‌ఫోన్లు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌ను సిఐ రజితరెడ్డి పర్యవేక్షణలో ఎస్ఐ సందీప్‌రెడ్డి వారి సిబ్బంది విజయవంతంగా నిర్వహించినందుకు డియస్పీ శ్రీధర్‌రెడ్డి అభినందించారు. పరారీలో ఉన్న కేతవరపు సాయిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు వారు తెలిపారు.



# ప్రభుత్వ హైస్కూల్లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం వంట చేస్తున్నారా లేదా శనివారం ఉండాల్సిన వంటలు ఏమిటి అని ఆరా తీశారు. ఎటువంటి కూరగాయలు వండుతున్నారు. అన్నం సరిగా ఉడికిందా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను, వంట చేసే వారిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన వంటను విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులను వంట వారిని ఆదేశించారు. అదేవిధంగా శనివారం వంటలలో దోసకాయలు ఎక్కువయ్యాయని ఉండాల్సిన మెనూ ప్రకారం ఎందుకు వండడం లేదని నిలదీశారు. కూర బాగోలేదని విద్యార్థులు చెప్పడంతో వంట మనుషులు, మధ్యాహ్న భోజన ఇంచార్జి టీచర్ పై బీర్ల ఐలయ్య ఫైర్ అయ్యారు. ఈ సందర్భంలో మధ్యాహ్న భోజనం ఇన్చార్జి ఎవరు అని అడుగుగా గా అక్కడికి వచ్చిన టీచర్ను బీర్ల ఐలయ్య కూర బాగాలేదని మండిపడ్డారు, దీంతో ఆ టీచర్ వినూత్నమైన రీతిలో వేలు చూపుతూ బీర్ల అయిలయ్యకి సమాధానం ఇచ్చింది. అదేవిధంగా పాఠశాలలో గదులను మిగతా 3లో

# యాదాద్రిలో కట్టు దిట్టమైన భద్రత

## వైకుంఠ ద్వారం వద్ద ఆకస్మిక తనిఖీలు చేపట్టిన గుట్ట పోలీసులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట కట్టుదిట్టమైన భద్రతపై స్పెషల్ ఫోకస్ తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం అయిన శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రధాన వైకుంఠ ద్వారా గోపురం వద్ద శనివారం ద్విచక్ర వాహనాలపై ఆకస్మిక తనిఖీలు ఏర్పాట్లు చేసిన యాదగిరిగుట్ట పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ సిఐ బి.భాస్కర్ యాదాద్రి టీం.

# నిత్య కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్య క్షేత్రంలో ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు, కళ్యాణంతో పాటు, సుదర్శన నరసింహ హోమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచ నారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతోఅభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంక రించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హోమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి తొమ్మి ది గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన.

# అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల మంజూరు

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః హుజూర్‌నగర్‌కు మరొక రెండు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవోనెం.43 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి,అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి, సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మొత్తం 04 న్యాయస్థానాలు కొనసాగుతుండగా తాజారా మంజూరైన మరో న్యాయస్థానాలను కలుపుకుని హుజూర్‌నగర్‌లో న్యాయస్థానాల సంఖ్య 6కు చేరినట్లు తెలిపారు.నూతనంగా మంజూరైన స్థానాలకు త్వరలోనే సిబ్బందిని కేటాయిస్తామని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నట్లు వారు తెలిపారు.కాగా జీవో ద్వారా హనుమకొండకు అదనపు జిల్లా న్యాయస్థానం, సుల్తానాబాద్, సంగారెడ్డి, దేవరకద్ర, భీమనగల్‌కు ఒక్కొక్కటి చొప్పున, జయశంకర్ భూపాలపల్లికి 02 జూనియర్ సివిల్ జడ్జి కోర్టులను మొత్తం కలిపి 9 న్యాయస్థాలను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసినట్లు వారు తెలిపారు.

# మాల మహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శిగా పాలపాటి సుమలత

మునగాల, మేజర్‌న్యూస్ : హైదరాబాదులో శనివారం జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా మాలమహానాడు జాతీయ అధ్య క్షులు జి.చెన్నయ్య పాల్గొని, మాట్లాడుతూ భారత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశాల కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని మాలలకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి కొట్లాడాలని మాల మహానాడు నాయకు లకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మునగాల మండలం కుక్కిరేణి గ్రామానికి చెందిన పాలపాటి సుమలతను మాల మహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమించి నియామక పత్రం అందజే యడం జరిగింది. నియామక పత్రం తీసుకున్న పాలపాటి సుమలత మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు మాల మహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చిన జాతీయ అధ్యక్షులు జి.చెన్నయ్యకి రాష్ట్ర అధ్యక్షులు బూరుగు వెంకటేశ్వర్లుకి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరళకి, నా యొక్క నియమకానికి సహకరించిన మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధు బాబుకి, సూర్యాపేట జిల్లా మహిళ అధ్యక్షురాలు సప్పిడి సావిత్రికి కృతజ్ఞతలు



తెలియజేస్తూ రాష్ట్రంలో మహిళలకు ఎక్కడ ఈ అన్యాయం జరిగిన జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య, నాయకత్వంలో పోరాటానికి ముందు ఉండి నడుస్తానని అందరిని కలుపుకొని మాల అభివృద్ధికై పని చేస్తానని ఆమె అన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాలన్నింటికీ పక్కా భవనాలు

## ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాలు అన్నిటికి పక్కాభవనాలు నిర్మిస్తామని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తం రెడ్డి అన్నారు. అనం తగిరి మండలంలోని రాయలసీంగారం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ గ్రామాల సర్వతోము కా అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్యాలయాలు వేదికగా ఉపయోగపడతాయన్నారు.



అనంతరం గ్రామంలో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అక్కనుండి ఉన్నత పాఠశాల కిల్లి అక్కడ వసతులను పరిశీలించి సమస్యలను ఉపాధ్యాయుల విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రం లో నిర్మించనున్న తాసిల్దార్ పోలీస్ స్టేషన్ భవనాలకు స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు ముసుగు శ్రీనివాసరెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, దేగ కొండయ్య గద్దె రఘుతో పాటు పలువురు మండల నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల సోదాలు

## - రూ.12 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన ధరణి కంప్యూటర్ ఆపరేటర్ విజేతారెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః స్థానిక మండల తహసీల్ధార్ కార్యాలయంలో నల్లగొండ జిల్లా ఏసీబీ డియస్పీ జగదీష్‌చందర్ ఆధ్వర్యంలో ఏసీబీ అధికారులు శనివారం సోదాలు నిర్వహించారు. కాగా ఈ సోదాల్లో మండలంలోని కరక్కాలయగూడెం గ్రామానికి చెందిన రైతు తోట రాంబాబు ఫిర్యాదు మేరకు తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులకు లంచం తీసుకుంటూ ధరణి కంప్యూటర్ ఆపరేటర్ విజేతారెడ్డి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమిని తన పేరు మీద మ్యూటేషన్ చేయించి ప్రొసీడింగ్ పత్రాలను అందించే విషయంలో రైతు వద్ద నుండి రూ.20 వేలు లంచం డిమాండ్ చేయగా రైతు అంత ఇవ్వలేనని తెలపడంతో ఎకరానికి రూ.1000ల చొప్పున 12 ఎకరాలకు రూ.12వేలకు ఒప్పించుకున్నట్లు తెలిపారు. సంబంధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు తహసీల్ధార్ కార్యాలయంలో విజేతారెడ్డికి రైతు డబ్బులు అందిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నల్లగొండ రేంజ్ ఏసీబీ అధికారులు విజేతరెడ్డి లంచం తీసుకున్నట్లు రసాయన పరీక్షలు రుజువు కావడంతో నిందితుడి విజేతారెడ్డిని హైద రాబాద్‌లో నాంపల్లి ఏబీసీ కోర్టు ముందు హజరు పరిచేందుకు అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఇంకా ఈ కేసుకు సంబంధించి ఎవరైనా అధికారుల పాత్ర ఉందా అనేది విచారణలో తేలుతుందని అనంత రం వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్య ప్రజల నుండి ఏ అధికారి అయిన లంచం ఆ శించినట్లయితే వెంటనే ఏసీబీ టోల్‌ఫ్రీ నెంబర్1064కు డయల్ చేసి వివరాలు తెలిపినట్లయితే అవినీతి అధికారులను పట్టుకుని వారికి తగిన శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు శస్త్ర చికిత్సలు నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న తెచ్చారని ఇందుకుగాను శనివారం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ వైద్య కళాశాలలోని ఆడిటోరియంలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్ల బృందంలోని డాక్టర్లు శ్రీకాంత్, నిఖిత, దివ్య, అనస్తేసియా డాక్టర్లు డాక్టర్ బద్రి నారాయణ, పరమేశ్వరి, సుధ, గిరిలను శాలువా, జ్ఞాపికలతోసన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి రెండింటిని పటిష్టం చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నీ సౌకర్యాలు కల్పిస్తున్నదని తెలిపారు. విద్యార్థుల కోరిక మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలలో జిమ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి చెడు వ్యసనాలకులోను కాకుండా వృద్ధిలోకి రావాలని అన్నారు. సహాయ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నగేష్ మాట్లాడుతూ నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి వైద్యులకు, అలాగే నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల బోధన, బోధనేతర సిబ్బందికి జిల్లా కలెక్టర్ అందిస్తున్న ప్రోత్సాహానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో సీనియర్ ఫ్యాకల్టీతో పాటు, అన్ని రకాల సౌకర్యాలు, వైద్యపరమైన జాగ్రత్తలు, సేవలు అన్ని బాగున్నాయని, అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి మహిళ కడుపులో నుంచి 6 కిలోల కణతిని తొలగించిన డాక్టర్ల బృంధాన్ని ఆయన అభినందించారు. శస్త్ర చికిత్స నిర్వహించిన డాక్టర్లు శ్రీకాంత్, అనస్తేసియా డాక్టర్ బద్రి నారాయణలు మాట్లాడుతూ శస్త్ర నిర్వహించిన రోగి వివరాలు, సహకరించిన డాక్టర్లు, అనస్తేసియా బృందం తదితర వివరాలను వెల్లడించారు. అంతకుముందు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ గదిలో నిర్వహించిన ప్రభుత్వ వైద్య కళాశాల మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటుచేసే మౌలిక సదుపాయాలు, అకాడమిక్ సౌకర్యాలు, భవనాలు, లెక్చర్ హాల్స్, లైబ్రరీ, లేబరేటరీ, విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ తదితర విషయాల పై సమీక్షించారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు కాకుండా అత్యవసరమైన వాటికి ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించేందుకు సిద్ధం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వైద్య కళాశాలలో నూతనంగా నిర్మించిన మ్యూజియం, ఇండోర్ గేమ్స్ హాల్, డిస్సెక్షన్ హాల్, డైనింగ్ హాల్‌లను పరిశీలించారు. ఆ తర్వాత మెడికల్ కళాశాల పక్కనే ఉన్న స్థలంలో నర్సింగ్ కళాశాల నిర్మాణానికై స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పక్కనే ఉన్న ఎస్ఎల్బీసీ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు చాక్లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాగా చదువుకోవాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్మాణంలో ఉన్న టీచింగ్ హాస్పిటల్ నిర్మాణాన్ని తనిఖీ చేసి త్వరితగతిన పనులు పూర్తిచేయాలని, సాధ్యమైనంత త్వరగా ఈ భవనాన్ని అందుబాటులోకి తీసుకువచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ సహాయ డైరెక్టర్ డాక్టర్ నగేష్ తో పాటు, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాని, ప్రభుత్వ ప్రధానాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్, డిసి హెచ్ ఎస్ మాతృనాయక్, ప్రభుత్వ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ వినీల రాణి, రామచంద్ర, టిఎస్ఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అజీజ్, డాక్టర్లు వందన, స్వరూప రాణి తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ హైస్కూల్లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

తనిఖీ చేసి విద్యార్థుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని ఈ మేరకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించడంతోపాటు కార్పోరేట్ స్థాయి విద్యను పేద విద్యార్థులకు కూడా అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మధ్యాహ్న భోజనం ద్వారా పేద విద్యార్థులకు నాణ్యమైన సన్న బియ్యం భోజనాన్ని అందిస్తుందని అన్నారు. విద్యార్థులకు ఆరోగ్యాన్ని ఇచ్చే మెనూ ఏర్పాటు చేశామని ఆ మెనూ ప్రకారం ప్రతిరోజు విద్యార్థులకు ఆరోగ్యకరమైన భోజనాన్ని అందించాలని ఆదేశిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా ఏవైనా ఇబ్బందులు తలెత్తిన సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు సరైన భోజనం అందకపోయినా, మంచి విద్య లభించక పోయిన ఊరుకునేది లేదని అన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ ఉపాధ్యాయులు వంట వారితో మాట్లాడి పాఠశాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, బందారపు బిక్షపతి, కానుగు బాలరాజ్, నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, సుడిగు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మూడవరోజు శ్రీ వారాహి అమ్మవారి పూజలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : గత మూడు రోజులుగా శ్రీ వారాహి అమ్మవారి పూజలు చింతపల్లి మండల కేంద్రంతో పాటు గోడకొండ్ల గ్రామంలో పూజలు నిర్వహిస్తున్నారు. చింతపల్లి సాయి సన్నిధిలో 3వ రోజు శ్రీ వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా గోడకొండ్ల గ్రామంలోని నాగబట్ల. పవన్ కుమార్ శర్మ స్వగృహంలో అమ్మవారి పీఠం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పవన్ శర్మ మాట్లాడుతూ ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు, వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు ఇస్తున్నట్లు తెలిపారు. చివరి రోజు భక్తులకు ప్రత్యేక దర్శనాలతో పాటు, అన్నప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు పూజారి పవన్ శర్మ తెలిపారు.

# టిఎస్‌జెఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా గుంటి శ్రీనివాస్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిఎస్‌జెఏ) సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్టు గుంటి శ్రీనివాస్‌ను నియమించారు. ఈ మేరకు శనివారం అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమాపేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి రాష్ట్ర కమిటి సభ్యులు శనివారం జర్నలిజంలో ఎంతో అనుభవం ఉన్న శ్రీనివాస్ పైన నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లా మిత్రులు అందరూ శ్రీనివాస్‌కు కాంటాక్ట్‌లో ఉండాలని ప్రతి ఒక్కరూ ప్రోటోకాల్ పాటించాలని రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సూచించారు. ఈ సందర్భంగా గుంటి శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరికి అదేవిధంగా రాష్ట్ర కమిటి ఉమ్మడి జిల్లా కమిటి, సభ్యులందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి,రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసం అసోసియేషన్ నియమ నిబంధనలకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# "పోలిశెట్టి ఫౌండేషన్" ద్వారా ఆర్థిక సహాయం

భువనగిరి జిల్లా బ్యూరో

భువనగిరి పట్టణ అర్బన్ కాలనీ 1వ వార్డ్‌కి చెందిన కీ"శే"పోతుకనూరి శ్రీనివాస్ చారి ఆకస్మికగా చనిపోవడంతో పోలిశెట్టిట్ ఫౌండేషన్ చైర్మన్ మాజీ కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్ కుమార్ వెళ్లి వారి మృత్యుదేహానికి పూలమాల వేసి నివ్వలు అర్పించి వారి కుటుంబం సభ్యులను ఓవదార్చి పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా 5000/-ఆర్థిక సాయం చేయడం జరిగింది. 20 రోజుల క్రితమే కూతురి వివాహం చేయడం జరిగింది వారి కుటుంబం విషాదం ఏర్పాడంతో వారి కుటుంబం సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబంనికీ భవిష్యత్‌లో అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం వస్తుపుల అభినేయ, రమేష్ చారీ, నర్సింహా, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లు సామాజిక సేవలో ముందుండాలి

## రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య



కోదాడ, మేజర్‌న్యూస్ : విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జూన్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను సామూహికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిటైర్ అయిన తర్వాత ఇంటి వద్ద ఒంటరిగా గడపకుండా ప్రతిరోజు సంఘ కార్యాలయానికి వచ్చి ఆట, పాటలతో సంతోషంగా గడపాలన్నారు. కోదాడ యూనిట్ వారు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. అనంతరం జన్మదిన వేడుకలు జరుపుకునే వారితో కేక్ కట్ చేయించి శాలువా, మెమెంటో, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, బొల్లు రాంబాబు, పొట్ట జగన్మోహన్, హనుమారెడ్డి, వెంకటేశ్వరరావు, విద్యాసాగర్, నరసయ్య, భ్రమరాంబ, శోభ, రఘువర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : జులై ఏడో తారీఖున ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుందామని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ పిలుపునిచ్చారు. శనివారం కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణకై మాదిగ బిడ్డలు అలుపెరగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. వర్గీకరణ కై జరిగిన పోరాటంలో తమ మాదిగ జాతి బిడ్డలు ఎంతోమంది అమరులయ్యారని వారి త్యాగాల ఫలితంగానే నేడు వర్గీకరణ సాధించామని తెలిపారు. వర్గీకరణ అనంతరం మొదటిసారిగా జరిగే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ గ్రామాన వాడ వాడల పార్టీ దిమ్మెలకు రంగులు వేసి జెండాలు ఆవిష్కరించి పండుగ వాతావరణంలో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే అసెంబ్లీలో వర్గీకరణ చట్టం అమలు చేసినందుకు మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బొల్లపోగు స్వామి, ఎమ్మెస్ఎఫ్ కోదాడ నియోజకవర్గ నాయకులు పిడమర్తి బాబురావు,కోదాడ మండల అధ్యక్షులు నారకట్ల ప్రసాద్, మండల నాయకులు సోమపొంగు శ్రీను, మాడుగుల రాహుల్, గుండెపంగు నాగేంద్రబాబు, భాను, విక్కీ, సాయి హేమంత్, ములుగురు నాని, వినయ్ కుమార్ ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### తెలంగాణ రైతు కమిషన్ ఛైర్మన్

# కోదండ రెడ్డిని కలిసిన గ్రాడ్యుయేట్ ఏఈఓలు

### - సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి శనివారం మునుగోడు మండల కేంద్రంలో రైతు వేదికలో జరిగిన లీఫ్ సమావేశనికి హాజరైనారు. ఈ సందర్భంగ్ గ్రాడ్యుయేట్ వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓ) సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాలకూరి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఏఈవోల సమస్యల పై వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన కమిషన్ ఛైర్మన్ ఏఈఓలు ఎదుర్కొంటున్న సమస్యల పైన, రైతు వేదిక నిర్వహణ ఖర్చులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానాని హామీ ఇచ్చారు. గత రెండు సంవత్సరాలుగా నిధులు విడుదల చేయకపోవడం వలన నిర్వహణ ఖర్చులను ఏఈవోల జీతం నుండి భరించడం వల్ల ఏఈఓలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా రైతు వేదికలను శుభ్రపరచుటకు, చూసుకొనుటకు ఒక అటెండర్‌ని కేటాయించాలని, రైతు వేదికల ద్వారా ఎరువులను విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలని కోరారు. అర్హత కలిగిన 700 మంది గ్రాడ్యుయేట్ ఏఈఓలకు పదోన్నతి కల్పించాలని, అసంపూర్తిగా ఉన్న రైతు వేదికలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వాహిద్, నిఖిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### సైంటిస్ట్ రాధాకృష్ణ శర్మ జ్ఞాపకార్థంగా చామలేడు పాఠశాలలో

# బ్యాగులు, పెన్నులు పంపిణీ



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం చామలేడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు సైంటిస్ట్ అన్నెపర్తి రాధాకృష్ణ శర్మ జ్ఞాపకార్థం శనివారం చామలేడు ప్రాథమిక పాఠశాలలో వారి సోదరుడు అన్నెపర్తి శివాజీ శర్మ విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, కంపాక్స్ బాక్సులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి సోదరుడు కీర్తిశేషులు సైంటిస్ట్ రాధాకృష్ణ శర్మ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలంగాణ ప్రభుత్వం ఆధునిక వసతులు సమకూర్చిందని అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల యాదగిరి, ఎస్.ఐ పసుపులేటి మధు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారం జగదీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయినులు లక్ష్మీ, పద్మ, మాజీ చైర్మన్ డి.శంకర్, గ్రామస్తులు ముడుసు పెద్ద మల్లయ్య, మామిడి పెద్దులు, దాము యాలాద్రి, బొడ్డుపల్లి వేణు, వంగూరి రామచంద్రం, దోటి గణేష్, పగడాల మణిసూధన్, కట్ట శివ తదితరులు పాల్గొన్నారు.

### ఈదులకంటి అశోక్ పార్థివ దేహానికి నివాళులర్పించి

# ఆర్థిక సహాయం చేసిన తీర్వారి ఆంజనేయులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని వెలగలగూడెం గ్రామానికి చెందిన ఈదులకంటి అశోక్ శనివారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకుడు తీర్వారి ఆంజనేయులు ఈదులకంటి అశోక్ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులు ఓదార్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో తన వంతుగా రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు.

### మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు

# చైర్లు బహూకరించిన కర్నాటి నారాయణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థి, మల్లికార్జున పారా బాయిల్డ్ రైస్ మిల్లు అదినేత కర్నాటి నారాయణ ఇచ్చిన మాట ప్రకారం శనివారం నా ప్రభుత్వ పాఠశాల బాగుండాలి అందుకు నేను ఎంత చేసినా తక్కువే అని 20 చైర్లను బహూకరించారు. మేము ఎప్పుడూ ఏది అడిగినా కాదనకుండా సహాయం చేసే వ్యక్తి అడిగిన వెంటనే పంపించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్, ఎంపీపీఎస్ తరుపున హృదయ పూర్వక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కాల్వపల్లి పాల సంఘం చైర్మన్‌గా గుంటి శ్రీశైలం



రాజపేట, మేజర్‌న్యూస్ : కాల్వపల్లి మదర్ డైరీ పాల ఉత్పత్తిదారుల పరస్పర సహకార సంఘం ఎన్నిక శనివారం నిర్వహించారు. చైర్మన్‌గా గుంటి శ్రీశైలంను 8వ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా వట్టిపల్లి వెంకటేశం, ఇంజ మల్లేశం ను ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి దొడ్డి రాములు తెలిపారు. సందర్భంగా చైర్మన్ శ్రీశైలం మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతనంగా ఎంపికైన చైర్మన్, డైరెక్టర్లను మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ శాలువాతో సత్కరించే శుభాకాంక్షలు తెలిపారు.

# దోనియాలలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు శంకుస్థాపన



కొండమల్లేపల్లి రూరల్, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండలం దోనియాల గ్రామంలో శనివారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి దోనియాల గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణా పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల వెంకటేశ్వర్లు, కొండమల్లేపల్లి మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, గ్రామ నాయకులు జితేందర్ యాదవ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యానాయక్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి



కోదాడ, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కోదాడ నియోజకవర్గం పరిధిలోని 173 మంది లబ్ధిదారులకు రూ 58,52,500 విలువ చెక్కులను కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని, అనారోగ్యం గురైన వారికి ప్రమాదాల్లో గాయపడ్డ వారికి సీఎం సహాయనిది ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

***నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ భవనాల పరిశీలన***

కోదాడలో రూ.8 కోట్లతో నిర్మాణం చేస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, ఆర్ అండ్ బి సబ్ డివిజన్ కార్యాలయం పనులను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ భవన నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలతో వీలైనంత తొందరలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిసిసి నెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, కే.ఎల్.ఎన్.ప్రసాద్, ఆర్డీవో సూర్యనారాయణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ అధ్యక్షుడు బాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు, తుమాటి నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్లు, అన్ని మండలాల ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

***కాంగ్రెస్ పార్టీలో చేరిన అంజి గౌడ్***

టియుడబ్ల్యూజే 143 యూనియన్ మాజీ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆ సంఘానికి రాజీనామా చేసి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో క్యాంప్ కార్యాలయంలో ఆయన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలోచేరారు.



# జులై 9న సమ్మె నోటీసు : మాయ కృష్ణ



**భువనగిరి జిల్లా బ్యూరో**

భువనగిరి మున్సిపల్ కమిషనరికి జులై 9న సమ్మె నోటీసు, జులై 9న కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల స్వతంత్ర ఫ్రేటరేషన్, అసోసియేషన్ ఫ్లాంట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ పిలుపు మేరకు భువనగిరి మున్సిపల్ కమిషనర్‌కి దేశవ్యాప్త సమ్మె నోటీస్ అందజేసిన సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌గా తీసుకొచ్చి వాటిని అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. ఈ చర్య భారత రాజ్యాంగంలో ఆర్టికల్(19) వన్‌సి ఆర్టికల్ 21, 24, 39డికి విరుద్ధమైనవి నాలుగు కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరమవుతుంది కార్మికుల సమిష్టి బేరాసారాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది సమ్మెకు సైతం పరిమి తులు ఏర్పడతాయి ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారు. కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి మే 20న దేశవ్యాప్త సమ్మెనుకు పిలుపునిచ్చాయి. కానీ ఏప్రిల్ 22న పహేల్ గ్రామంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించగా పాకిస్తాన్ భారతదేశం యుద్ధ వాతావరణం ఉన్నందున వాయిదా వేసుకుని జూలై 9న సమ్మె కార్మిక సంఘాలు కలిసి పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా భువనగిరి పట్టణం మున్సిపాలిటీ కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో కమిషనర్ కి సమ్మె నోటిస్ ఇవ్వడం జరిగింది. కార్మికులందరూ జూలై 9న జరుగు సమ్మెలో పాల్గొని రోడ్లపైకి వచ్చి నిరసన కార్యక్రమాలు తెలియపరచాలని యూనియన్ అధ్యక్షులు మాయ కృష్ణ అన్నారు. కార్మిక చట్టాలు ఉన్నా కొన్ని పరిశ్రమల్లో కార్మికులకు అమలు చేయడం లేదు. ఆ చట్టాలనుమార్చితే కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ ఉంటాయని పోరాడి సాధించుకునే ఎన్ని గంటల పని గంటలను 12 గంటలకు పెంచే అవకాశం ఉన్నది. చిన్న పరిశ్రమలకు యూనియన్ పెట్టుకుని హక్కు కోల్పోతారు. బోనస్ గ్రాడివిటీ లాంటివి కూడా కోల్పోయే అవకాశాలు ఉన్నాయి అందుకే కార్మికులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య యూనియన్ నాయకులు పూదరి రామచందర్ ,ఆడెపు వెంకటేష్, విజయ్, బట్టు కొండల్, రవి, పొట్ట సునీత, లక్ష్మీ నరసమ్మ కార్మికులు పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీ

# సర్వతోముఖాభివృద్దే నా లక్ష్యం

**- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**- చండూరు మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పై క్యాంపు కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**- చండూరు మున్సిపాలిటీ పై అధికారులతో సమీక్ష సమావేశం**



మునుగోడు, మేజర్‌న్యూస్ : చండూరు మున్సిపాలిటీ సర్వతోముఖాభివృద్దే నా లక్ష్యం అని మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో చండూరు మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ పై క్యాంపు కార్యాలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన ప్రమాణాలు మెరుగుపడే విధంగా చండూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేసుకోవాలన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుకుంటూ అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాదుకు చెందిన సీనియర్ మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ సుభాని భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా భూగర్భ మురుగు నీటి వ్యవస్థ, మురుగునీటి శుద్ధి కేంద్ర ఏర్పాటు, రోడ్ల నిర్మాణం, కూడళ్ళ నిర్మాణం, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, నూతన మున్సిపాలిటీ పరిపాలన భవనం, పార్కులు, షాపింగ్ కాంప్లెక్సులు నిర్మాణాలపై యాక్షన్ ప్లాన్ రెడీ చేయాలని సూచించారు. చండూరు రెవిన్యూ డివిజన్‌గా మారిన తర్వాత భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకొని వారికి సరిపడా మౌలిక వసతులను కల్పించాలని నిర్ణయించారు. ప్రధానంగా డ్రైనేజ్ సిస్టంపై లోతుగా అధ్యయనం చేసి దానికనుగుణంగా మాస్టర్ ప్లాన్ రెడీ చేశారు. ఈ యాక్షన్ ప్లాన్‌ను రానున్న మూడు ఆర్థిక సంవత్సరాలలో విడతల వారీగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ అభివృద్ధికి సంబంధించిన నిధులను ప్రభుత్వంతో మాట్లాడి తీసుకొచ్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. ఈ సమీక్ష సమావేశంలో హైదరాబాద్‌కు చెందిన మాస్టర్ ప్లాన్ సీనియర్ కన్సల్టెంట్ సుభాని, ఉమ్మడి నల్గొండ జిల్లా పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వరరావు, డిఈ మనోరమ, ఏఈ నాగ ప్రసాద్, విద్యుత్ ఏఈ గణేష్, చండూరు పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస పిల్లల ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం

**భువనగిరి జిల్లా బ్యూరో**



పట్టణంలోని న్యూ కుమ్మరి వాడ డాక్టర్ పద్మజ ఆసుపత్రి ఎదురుగా గల శ్రీ శ్రీనివాస పిల్లల జనరల్ ఆసుపత్రిలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు తాడూరి నరోత్తం తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ జి.అఖిల డాక్టర్ ప్రశాంత్ పోకలు సుమారు 200 మందికి బిపి షుగర్ గుండె థైరాయిడ్‌లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వడిచర్ల కృష్ణ యాదవ్, తాడూరి బిక్షపతి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సేవలో ఎమ్మెల్యే



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వీరికి కార్యనిర్వాహణాధికారి వెంకట్రావ్ ఐఏఎస్ ఆధ్వర్యంలో దర్శన ఏర్పాట్లు గావింపబడినది. వేదమండపంలో, వేద పండితులు, వేదాశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదం అందజేశారు.

## గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సుకు

# ఎమ్మెల్యేను ఆహ్వానించిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ

చండూర్, మేజర్‌న్యూస్ : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో జులై 13న హైదరాబాద్ గాంధీభవన్‌లోని ప్రకాశం హాల్లో నిర్వహిస్తున్న గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు, మహాత్మా చరక అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శాసనసభ్యులు మునుగోడుని, మ్మెల్సీ నెల్లికంటి సత్యం, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డిలు పాల్గొనాలని వారిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డి, సెక్రటరీ యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులులతో కలిసి ఆహ్వానించడం జరిగింది. మీరు వెంట తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి, రైతు కమిషన్ మెంబర్ కె.వి.ఎన్. రెడ్డి, భూమి సునీల్ పాల్గొన్నారు. గాంధీజీ సూచించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను విద్యార్థి దశ నుండే రానున్న తరాలకు అందించాలని, వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు, గాంధీ సంస్థలు గత కొన్ని సంవత్సరాలుగా విస్తృతస్థాయిలో గాంధీ తత్వంలో ప్రబోధించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనీ, ఈ కార్యక్రమంలో సుస్థిర విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ పరిశ్రమలు, పర్యావరణం, సహజ ఇంధన వనరులు, మత్తు పదార్థాల నిషేధం పై ప్రదర్శనలు, ప్రముఖులచే సందేశాలు ఉంటాయని యానాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.



గురుకుల డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లకు

# ఈ నెల 30 వరకు గడువు పొడగింపు



నాగార్జునసాగర్,మేజర్‌న్యూస్‌: స్థానిక మహాత్మజ్యోతిబాపూలే గురుకుల డిగ్రీ కళాశాల ( పురుషులు) నందు డిగ్రీ కోర్సులలో మొదటి సంవత్సరంలో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ఈ నెల 30 వరకు గడువు పొడిగించారని కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల నందు నాణ్యతతో కూడిన విద్య,ఉచిత వసతి, నోట్ పుస్తకాలు,పాఠ్య పుస్తకాలతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యాబోధన,పోటీ పరీక్షలకు ప్రత్యేక బోధన, ఆటలలో ఆసక్తిగల విద్యార్థులకు ఫిజికల్ డైరక్టర్లచే ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కళాశాల నందుబిఏ,బికాం, బిజడ్‌సి, ఎంపిజీ, ఎంపీసీ, ఎంపీసీఎస్ ఆసక్తి గల విద్యార్థులు వెంటనే వారి టెన్త్,ఇంటర్ మెమో, టీసీ,కులం,ఆదాయం,స్టడీ కండక్ట్ ఒరిజినల్ పత్రాలు, 3 జిరాక్స్ సెట్స్‌తో నేరుగా కళాశాలను సంప్రదించాలన్నారు. విద్యార్థులు పొందిన మార్కులు, సీట్ల లభ్యతను బట్టి సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకు 9640811664, 9642046006, 9492540363, 817665589 సెల్ నెంబర్స్‌ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ




గరిడేపల్లి, మేజర్‌న్యూస్ : అంతర్జాతీయ పేదల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్‌క్లబ్ సభ్యులు, రిటైర్డ్ హెచ్ఎం చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి ఆర్థిక సహకారంతో సుమారు రూ.1800ల విలువగల నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జిలకర్ర రామస్వామి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు చదవటం, రాయటం, ఇంగ్లీష్ భాషను ధారళంగా చదవడం నేర్చుకోవాలన్నారు.లయన్స్‌క్లబ్ పేదలకు సేవలందించడంలో ముందుంటుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న బాధితులకు, దివ్యాంగులకు వారికి తోచిన సహాయం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం హైమావతి, క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కీత కనకయ్య, త్రిపురం సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణులకు కార్మిక గుర్తింపు కార్డులు ఇచ్చిన ఎమ్మెల్యే జయవీర్

హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు విశ్వబ్రాహ్మణులకు తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులను అందజేసిన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు విశ్వబ్రాహ్మణుల నాయకులు అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.




# తప్పిపోయిన వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు



నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: మోతె మండలం నామారం గ్రామానికి చెందిన గుణగంటి వెంకులు గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లిలో ఉన్న తన కుమార్తె వద్దకు వచ్చి అక్కడి నుండి తప్పిపోయి నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచిక ల్‌దిన్నె గ్రామశివారులో ఉండటంతో ఇట్టి విషయాన్ని ఎస్ఐ రవీందర్‌కు సమాచారం అందించగా వెంటనే స్పందించి వారి కుటుంబ సభ్యులకు తప్పిపోయిన వ్యక్తిని అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పోలీస్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్**





సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : విద్యార్థులకి నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. శనివారం సూర్యాపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా స్టాక్ రూమ్‌లో ఉన్న బియ్యం, స్టాక్ రిజిష్టర్ వివరాలను పరిశీలించారు. అనంతరం సూర్యాపేట పట్టణంలోని తాళ్ళగడ్డలో ఉన్న టిజీఎస్‌డబ్ల్యు ఆర్‌ఈఐఎస్‌లో నిర్వహిస్తున్న హెల్త్ క్యాంప్‌ను సందర్శించారు. హెల్త్ చెకప్ జాగ్రత్తగా చేయాలని సూచించారు. అలాగే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో భాగంగా వండిన అన్నం నాణ్యత, అలాగే స్టాక్ వివరాలు, కూరగాయలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు నాగరాణి, టిజీఎస్‌డబ్లుఆర్‌ఈఐఎస్ ప్రిన్సిపల్ విద్యాసాగర్, ఉపాధ్యాయులు యాదయ్య, వెంకటేశ్వర్లు, ఆర్ఐ శ్రీధర్, జడ్‌పిహెచ్‌ఎస్ జూనియర్ అసిస్టెంట్లు సోమలక్ష్మి, ఫాతిమా సుల్తాన తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ తొలగింపు కుట్రలను మానుకోవాలి

**దుండగులను వెంటనే శిక్షించాలి**



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల పరిధిలోని గోవిందాపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహం చుట్టూ గార్డెన్ కోసం నిర్మించిన రాతి బునాది తొలగించడంతో ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘటన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సూరారం రాజు మాదిగ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహన్ని తొలగింపు కుట్రలో భాగంగానే ముందుగా రాతి బునాది తొలగించిన తర్వాత విగ్రహం శాశ్వతంగా తొలగించే కుట్రలను చేస్తున్నారని ఇలాంటి కుట్రలను మానుకోవాలి. ఈ ఘటనకు పాల్పడిన దుండగులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎమ్మార్పీఎస్ మరియు దళిత ప్రజాస్వామిక సంఘాలతో పెద్ద ఎత్తున ధర్నాలు నిరసనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు గజ్జెల్లి రవి మాదిగ, గూడెపు బాబు అడ్వకేట్, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బాలెంల నరేష్ మాదిగ, బాలెంల అయోధ్య, సీనియర్ నాయకులు మేకల ఇమ్మానుయేల్, బాలెంల మల్లయ్య, బోడ ఎల్లయ్య, గజ్జెల్లి క్రిష్ణ, గూడెపు సురేష్, కిరణ్, ఉమేష్, చెడిపెల్లి అంజయ్య, బోనాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవా కేంద్రాల్లో ప్రజల నుండి అడ్డగోలు వసూళ్లు

**– పట్టించుకోని అధికారులు**




నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌: మీ సేవా కేంద్రాల్లో అక్రమ వసూళ్ల దంగా జోరుగా కొనసాగుతోంది. ప్రభుత్వ పథకాల అమలు కోసం ప్రజలకు అందుబాటులో ఉన్న అన్నిసేవలు ఒకే చోట అందించేందుకు వీలుగా ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాల పట్ల అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టం వచ్చిన ంత వసూళ్లకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు కొత్త పథకాలు ప్రవేశపెడుతున్న క్రమంలో ప్రతి పనిలో మీసేవా కేంద్రాల అవసరం ఉండటంతో ప్రభుత్వం నిర్ణయించిన రేట్ల కంటే రూ.50 నుండి 100లు నిలువు దోపిడి చేస్తుండటంతో ప్రజలు అదనపు వసూళ్లతో బెంబేలెత్తుతున్నారు. అవసర ం త్వరగా పనిఅయిపోవాలి మరీ అడిగినంత ఇవ్వకుంటే ఎలాంటి సమస్యలు వస్తాయోనని అడిగినంత ఇచ్చేస్తూ ఎరవూ పట్టించుకోనప్పుడు ఏం చేస్తామనే పరిస్థితి. ప్రభుత్వ పథకాలపై ఇప్పటికే జిరాక్స్ సెంటర్ల చుట్టూ వందలాది రూపాయలు ఖర్చు చేస్తూ మీసేవ కేంద్రాల్లో ఇలా ప్రతి పనికి నిర్ణీత రేటు కంటే రెండు రెట్లు అధికంగా వసూలు చేస్తుండటం పట్ల ప్రజల నుండి విమర్శలు వెలివెత్తుతున్నాయి.పని ఒత్తిడిలో ఉన్నతాధికారులు కాస్త ప్రజలను దోచుకుంటున్న మీ సేవ కేంద్రాల పనితీరుపై పర్యవేక్షణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# లేబర్ కోడులు రద్దు అయ్యేంత వరకు పోరాటం

## జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేంతవరకు కార్మికులు పోరాటాలు నిర్వహించాలని ప్రజా సంఘాల డివైఎఫ్ఐ, ఆవాజ్ నాయకులు మూడవత్ రవి నాయక్, అయూబ్‌లు కోరారు. శనివారం స్థానిక రైల్వే స్టేషన్లో రైల్వే హమాలి వర్కర్స్‌లకు సమ్మె కరపత్రాలను అందజేసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కింద ప్రభుత్వం 26 కార్మిక చట్టాలను రద్దుచేసి కొత్తగా నాలుగు లేబర్ కోడులను తీసుకొ చ్చిందని దానివల్ల కార్మికులకు తీరని నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రమకు తగ్గ వేతనం అందక కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటారని, 12 గంటల పని విధానం అమలులోకి వస్తుందని చెప్పారు. కార్మికులకు సంక్షేమం దూరం అవుతుందని, కార్మిక చట్టాలు నిర్వీర్యం అవుతాయన్నారు. కార్మికులతో హక్కుల సాధన కోసం కొత్త లేబర్ కోడులు రద్దు చేసేంతవరకు పోరాటాలు నిర్వహించాలని కోరారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు దానికోసం జులై 1న స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో నియోజవర్గ స్థాయి అన్ని రంగాల కార్మికులు, యూనియన్ల సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి సంఘటిత అసంఘటిత కార్మికులు పెద్ద ఎత్తున హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు బధ్యనాయక్, రెడ్యా నాయక్, రవి, కిషన్ వెంకన్న, రాజేష్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 1న కార్మికుల జనరల్ బాడీ సమావేశం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : జులై 9న జరిగే దేశ యొక్క సార్వత్రిక సమ్మె జయప్రదం కోరుతూ జులై 1న మిర్యాలగూడలోని మార్కండేయ ఫంక్షన్ హాల్ లో కార్మికుల,యూనియన్ల జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మిర్యాలగూడ నియోజవర్గంలోని దామరచర్ల అడవిదేవులపల్లి, మిర్యాలగూడ రూరల్ మిర్యాలగూడ పట్టణం వేములపల్లి, మాడుగులపల్లి మండలాలకు సంబంధించిన అన్ని రంగాలు యూనియన్‌లో పనిచేస్తున్న సంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ రెడ్డి హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ ముల్లు గౌతమ్ రెడ్డి, జిల్లా నాయకులు ముత్యాల లక్ష్మీనారాయణ మాలి చిన రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలో ఎంఈఓ ఆకస్మిక తనిఖీ

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో శనివారం ప్రైవేట్ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన ఎంఈఓ బాలునాయక్. తనిఖీల్లో భాగంగా లిటిల్ రాకెట్, సాంస్కృతి పాఠశాల, నవ జ్యోతి పాఠశాలలను సందర్శించి నోటీస్ బోర్డ్ పై ఫీజుల వివరాలు, బస్సుల ఫిట్నెస్ వివరాలు, పాఠశాల గుర్తింపు వివరాలు విద్యార్థుల తల్లిదండ్రులకు అందుబాటులో అర్థమయ్యే విధంగా ఉండాలని. మండలంలోని ఏ ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్స్ అమ్మితే విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు సమాచారం అందించాలని ఎంఈఓ బాలునాయక్ తెలిపారు.

# పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : పౌష్టికాహారంతో పరిపూర్ణ ఆరోగ్యం కలిగి ఉంటుందని, స్వయం సహాయక సంఘం, గ్రామ సంఘం నిర్వహణ, వివిధ ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యం పౌష్టికాహారం పై పూర్తి అవగాహన కార్యక్రమాన్ని తుర్కపల్లి మండల కేంద్రంలోని మహిళా సమైక్య కార్యాలయంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని 35 గ్రామ సంఘాల్లో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సంఘం పదాధికారులు, అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారిలకు వారి యొక్క విధులు, బాధ్యతల పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి పాల్గొని పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిఆర్పిలు జిల్లా ఐబి ఏపిఎం మల్లేశం, మండల ఏపీఎం చంచల యాదగిరి, సీసీలు పరుశరాములు, శివకుమార్, అకౌంటెంట్ లక్ష్మి, కంప్యూటర్ ఆపరేటర్ షాహిన్, పదాధికారులు, అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, మహిళలు పాల్గొన్నారు.


# నడ్డివారిగూడెంలో గడ్డి వాము దగ్ధం





గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలోని నడ్డివారిగూడెంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నడ్డివారిగూడెం గ్రామానికి చెందిన నడ్డీ యాదయ్య పశువుల కోసం తన చేనులో గడ్డివామును నిల్వ చేసుకున్నాడు. పొలంలో గడ్డి వామ్ ఎవరు లేని సమయంలో నిప్పు అంటుకొని తగలబడింది గడ్డి కట్టలు 350 నిప్పురవ్వలు గడ్డివాముపై పడ్డాయి. దీంతో ఒక్కసారిగా మంటలంటుకున్నాయి. దీంతో గమనించిన స్థానికులు ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. పశువుల కోసం నిల్వ చేసుకున్న గడ్డి దగ్ధం కావడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు.

# మీడియా పై దాడి అమానుషం



మునగాల, మేజర్‌న్యూస్ : పత్రికా ఆఫీసు ల పైన మీడియా సంస్థల కార్యాలయాల పైన దాడి చేసి మీడియా గొంతు నొక్కి వారిని భయభ్రాంతులకు గురిచేయాలని భారత రాష్ట్ర సమితి నేతల ప్రయత్నం అమానుషం దారుణం. వాళ్ళు తాము ఇంకా అధికారంలో ఉన్నాము అనే భ్రమలో ఉన్నారా ? మీరు చేసిన అవినీతి అక్రమాల వల్ల మీ అధికారం పోయి చాలాకాలం అయింది. తస్మాత్ జాగ్రత్త. మీ ఆటలు ఇక సాగవు. మీ పార్టీ తెలంగాణ ప్రజలకు చేసిన మోసం అందరికీ అర్థం అయింది. మిమ్మల్ని భూస్థాపితం చేసే వరకు తెలంగాణ ప్రజలు నిద్రపోరు. న్యూస్ కార్యాలయం పై దాడి ప్రజాస్వామ్యం పై దాడి అని ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి ప్రభుత్వం ఈ దాడికి బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మునగాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాదెళ్ళ గోపాలరావు శనివారం ఒక కార్యక్రమంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దాడిని ప్రజాస్వామ్య వాదులు అందరూ ఖండించాలని ఆయన కోరారు. ఈ దాడి వెనుక ఉన్న వారిని కూడా కఠినంగా శిక్షించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

## మండల విద్యాధికారి నోముల యాదగిరి



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందిస్తున్నామని మండల విద్యాధికారి నోముల యాదగిరి అన్నారు.శనివారం గుర్రంపోడ్ మండలం జిన్నాయిచింత గ్రామంలో మూతబడిన పాఠశాలను స్థానిక ఉపాధ్యాయుల సహకారంతో ప్రారంభించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలకు నమ్మకంతో పంపించాలని ఆయన అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ రావు సొంత ఖర్చులతో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిర్మలా మేరీ, శశికళ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు భూతం తిరుపతి, సింగిల్ విండో డైరెక్టర్ అర్జున్ రావు, సుజాత, వల్కి మల్లేష్, రామలింగయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మంచిగా చదువుకుని పాఠశాలకు పేరు తీసుకరావాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః దాతలు అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవడంతో పాటు మంచి చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకరావాలని ఆశ్రీ ఫౌండే షన్ చైర్మన్ కందుల పరిపూర్ణ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు ఆయన రూ.88 వేలు విలువ చేసే 45 స్టడీ చైర్స్ స్వెటర్లను ఎంఈవో చత్రునాయక్, హెచ్ఎం హైమావతి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడేటటువంటి మెటిరియల్స్‌ను అందచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దీప్తి, కిషోర్,సౌజన్య, కందుల వీరనారాయణరెడ్డి,కస్తూరి, ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



# చట్టం రైతు చుట్టం చేయడమే సాగు న్యాయ యాత్ర లక్ష్యం

## - వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి

## - భూమి సునీల్ సారధ్యంలో సాగు న్యాయ యాత్ర ప్రారంభం





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : చట్టం రైతుకు చుట్టం చేయడమే సాగు న్యాయ యాత్ర లక్ష్యం అని వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. శనివారము భూదానోద్యమానికి నాంది పలికిన భూధాన్ పోచంపల్లి లో భూభారతి రూపకర్త,వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ సారథ్యంలో లీగల్ ఎంపవర్మెంట్ అండ్ అసిస్టెంట్స్ ఫర్ ఫార్మర్స్ సొసైటీ (లీఫ్స్) సంస్థ ఆధ్వర్యంలో సాగు న్యాయ యాత్రను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా టూరిజం పార్కులో ఆచార్య వినోబాబావే, వేదిరే రామచంద్రారెడ్డి విగ్రహాలకు పూలమాల వేశారు. సాగు న్యాయ యాత్ర కరపత్రాలను జువ్వి చెట్టు కింద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండ రెడ్డి మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం అనేది ప్రధానమైన వృత్తి అని రైతుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు.భూమి సునీల్ సాగు న్యాయ యాత్ర కార్యక్రమాన్ని చేపట్టడం గొప్ప విషయమని కొనియాడారు. సాగు రంగంలో చట్టాల పాత్ర పెరుగుతూ వస్తుందని చట్టాలు వినియోగించగలిగితేనే ఏరువాక సాఫీగా సాగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చి రైతులకు భూ సమస్యలను పరిష్కరించనున్నట్లు వారు తెలిపారు. సాగు న్యాయ యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రతి గ్రామానికి వెళ్లి తెలియజేస్తే రైతుకు చట్టాలపై చట్టాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. అనంతరము భూమి సునీల్ మాట్లాడుతూ భూదానోద్యమానికి నాంది పలికిన భూధాన్ పోచంపల్లి నుండి సాగు న్యాయ యాత్ర ప్రారంభం కావడం ఆనందంగా ఉందని నేటి నుండి అక్టోబర్ 2 వరకు లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో 800 గ్రామాల మీదుగా దాదాపు 2400 కిలోమీటర్లు పర్యటించి పదివేల మంది రైతులను నేరుగా కలిసి వారికి కీలకమైన వ్యవసాయ చట్టాలను వివరించనున్నట్లు వారు తెలిపారు. భూమి, విత్తనం, సాగునీరు, పంట రుణాలు, పంటల బీమా మరియు వ్యవసాయ మార్కెట్లకు సంబంధించి అమలులో ఉన్న కీలక చట్టాలను వివరిస్తూ రూపొందించిన కరపత్రాన్ని రైతులకు అందజేయనున్నట్లు వారు తెలిపారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భూమి సునీల్ సారథ్యంలో లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన సాగు న్యాయ యాత్ర పూర్తి అయ్యేవరకు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ సందర్భంగా భూదాన చరిత్రను వారికి వివరించారు. ఈ సందర్భంగా లీఫ్స్ సంస్థకు కాంగ్రెస్ మండల నాయకులు గోరంటీ శ్రీనివాస్ రెడ్డి రూ.50,000 ల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంక్షేమ కమిషన్ మెంబర్ కేవిఎన్ రెడ్డి, లీఫ్స్ సంస్థ ఉపాధ్యక్షులు జీవన్ రెడ్డి, సెక్రెటరీ అబిలాష్, కోశాధికారి మల్లేష్, వ్యవసాయ అధికారి శైలజ, నరేష్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహా రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సుర్వి వెంకటేష్, మద్ది అంజిరెడ్డి,శ్రీనివాస్, సతీష్ చారి, మహేష్, కొయ్యడ నర్సింహా, వేషాల మురళి, ఏలే బిక్షపతి, సంస్థ సభ్యులు ప్రవీణ్, రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సెమ్స్ ఒలంపియాడ్ పరీక్షలో నాగార్జున విద్యార్థుల ప్రతిభ

## హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘన సత్కారం







నూతనకల్, మేజర్‌న్యూస్ : సెమ్స్ ఒలంపియాడ్ హైదరాబాద్ వారిచే నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలలో రాష్ట్ర స్థాయి ప్రథమ, తృతీయ, చతుర్ధ ర్యాంకులు సాధించిన మండల కేంద్రానికి చెందిన నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులకు శనివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెమ్స్ కన్వీనర్ ఆరుకాల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డులను ప్రధానం చేసి మెమోంటోలను, నగదు బహుమతిని అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గల విద్యార్థులు ప్రతిభను చూపి రాష్ట్రస్థాయిలో రాణించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి సహకరించిన పాఠశాల రెస్పాండెంట్, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను సత్కరించారు. సైన్స్ విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సంకినేని ప్రణీత్ రావు, స్టేట్ థర్డ్ ర్యాంక్ నోముల శ్రీనీత,మ్యాథ్స్ విభాగంలో వేల్పుల చరణ్ స్టేట్ థర్డ్ ర్యాంక్, జక్కుల గంగోత్రి,బోయిని సంజనలు స్టేట్ ఫోర్త్ ర్యాంకులు సాధించగా, ఆంగ్ల విభాగంలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ పులిగిళ్ళ భార్గవ్, స్టేట్ థర్డ్ ర్యాంక్ పిల్లలమర్రి హారికలు సాధించి అవార్డులు పొందారు. అవార్డులు పొందిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు నోముల మహేష్ తేజస్వి, సంకినేని శ్రీనివాసరావు శ్రావణి, పులిగిల్ల అశోక్, పిల్లలమర్రి రవి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీవారి వసంతోత్సవం



*భువనగిరి జిల్లా బ్యూరో*

ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం సందర్భంగా జల నారాయణ స్వామి వారికి మంగళహారతులు సమర్పించారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ప్రతి దరఖాస్తు భూ భారతిలో నమోదు

## - అదనపు కలెక్టర్ వీరారెడ్డి

*భువనగిరి జిల్లా బ్యూరో*




భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి డిస్పోజల్ చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. శనివారం భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో భూ భారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. వచ్చిన ప్రతి దరఖాస్తును భూ భారతిలో నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తుకు నోటీసు జారీ చేసి విచారణ చేసిన అనంతరం భూ సమస్య దరఖాస్తులు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించి ఫైల్ ఎప్పటికపుడు డిస్పోజ్ చేయాలన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, భూ సంబంధిత సమస్యలు మార్పులు, చేర్పులు పాత రికార్డుల ఆధారంగానే పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన అధ్యక్షులు బోయిని చంద్రమౌళి



దేవరకొండ, మేజర్‌న్యూస్ : శనివారం హైదరాబాదు సోమాజిగూడలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్, కార్మిక శాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ప్రదాత గడ్డం వివేక్ వెంకటస్వామిని తన నివాసంలో దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు బోయిని చంద్రమౌళి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.